# తియ్యాని ఒప్పందం

ప్రతాప వెంకట సుబ్బారాయుడు

రాత్రి తొమ్మిది గంటలు.

ఒకరికొకరం హత్తుకుని... వెచ్చని అనుభూతులు పంచుకుంటూ... స్వర్గారోహణం చెయ్యాల్సిన ఈ సమయంలో మంచానికి అవైపు అటు తిరిగి రమ్యప్రియ... బ్యాక్ నుంచి ఆ ఫిజిక్‌ను కాంక్షగా చూస్తూ ఈవైపు నేను.

మా ఇద్దరికీ పెళ్లయి నాలుగు నెలలైంది. 'ఆ విషయంలో' తనివి తీరలేదు.

ప్రతీ రాత్రీ కొత్త రాత్రే.

ఆఫీసు నుంచి ఎంత అలసిపోయి వచ్చినా... ఆ సౌందర్యాన్ని చూడగానే ఉత్సాహం ఉరకలేస్తుంది. అసలే అపురూపమైన అందం... అదీన చక్కగా సింగారించుకుంటుంది. ఏ ఒక్కరోజూ ఆ విషయంలో నిర్లక్ష్యంగా వుండదు. శృంగారదేవత నన్ను వరించి భార్య రూపంలో వరాలిస్తోందేమో అనిపిస్తుంది.

నాలుగు నెలల క్రితం పెళ్లిచూపుల్లో-

''మీతో కొద్ది మాట్లాడవచ్చా?'' తల కొంచెం పైకెత్తి...సిగ్గుతో కనులు వాల్చుతూ అంది రమ్యప్రియ.

''జనరల్‌గా ఈ డైలాగ్ అబ్బాయిలనటం రివాజు. ఇక్కడకాస్త రివర్సయింది'' పెళ్లిచూపులకొచ్చిన ఒక పెద్ద గట్టిగా అనడంతో అందరూ ఫక్కున నవ్వారు.

''వదిన చాలా ఫాస్టురోయ్' మా తమ్ముడన్నాడు.

రమ్యప్రియ తల్లిదండ్రులు ఆమె వంక ఉరిమి చూశారు.

మాతో వచ్చిన వాళ్లు షాకయ్యిపోయారు.

రమ్యప్రియ అత్తిపత్తి (టచ్ మి నాట్) మొక్కలా ముడుచుకుపోయింది.

''మీరు నాతో మాట్లాడొచ్చు'' అన్నాను నవ్వుతూ.

వెంటనే పక్కగదిలో మేము మాట్లాడుకోడానికి ఏర్పాట్లు జరిగిపోయాయి.


''మీరు నా మనసుకు బాగా నచ్చారు. ఎన్నో ఏళ్ల పుణ్యఫలితంగా మిమ్మల్ని చూడటం తటస్థించిందని నాకనిపిస్తోంది. నేను కూడా మీకు నచ్చాననే అనుకుంటున్నాను. నచ్చితే నా అంత అదృష్టవంతులు మరొకరుండరు. ఎంతో అదృష్టం చేసుకుంటే మానవ జన్మట...మా బామ్మ చెప్పింది. అనవసర అపార్థాలతో, బాధలతో జీవితాన్ని వృధా చేసుకోకూడదట. నామనసులో ఈ మాటలు నాటుకుపోయాయి.

జీవితంలో ఒక్కో క్షణం ఎంతో విలువైనది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చిన్నప్పుడు చక్కగా చదువుకోవాలి. యుక్తవయసులో పెళ్లి చేసుకొని దాంపత్యసుఖాన్ని తృప్తిగా అనుభవించాలి. వృద్ధాప్యంలో మన జీవితాన్ని ఒక్కసారి తరచి చూసుకుంటే 'అయ్యో, ఈ కోరిక తీరలేదే' అన్పించకూడదు. ఈ మాటలు మాత్రం మా బామ్మ చెప్పలేదు. లోకాన్ని పుస్తకాల్లో చదివి నేను ఏర్పరచుకున్న అభిప్రాయం.

'ఈ పిల్ల ఏమిట్రా బాబూ ఇలా మాట్లాడుతోంది... ఓవర్ స్పీడేమో' అని మీరు అనుమానపడక్కర్లేదు.

మనసులో కలిగే భావాలు వ్యక్తపరచడం నాకిష్టం. మనసులో సమాధి చేసి నటించడం నా వల్ల కాదు... మిమ్మల్ని చూస్తే మనసు విప్పి మాట్లాడాలనిపించింది. ఏమీ అనుకోవద్దు. ఇప్పటి వరకు భగవంతుడు నా కోరికలన్నీ తీర్చాడు. జీవితంలో అతి ముఖ్యమైనది... విలువైనదీ అయిన 'మీతో జీవితం పంచుకోవడం' అనే కోరిక తప్పక తీరుస్తాడని నా నమ్మకం. ఒకవేళ... నేను మీకు నచ్చకపోయినా మీరు నిస్సంకోచంగా, నిర్మొహమాటంగా చెప్పొచ్చు. ఈ జన్మకింతే ప్రాప్తం అనుకుంటాను'' చివరి మాటల్లో వ్యక్తమయిన బాధ నా మనసుని మెలితిప్పింది.నేను ఆమె దగ్గరగా సజలాలయిన కళ్ళను తుడిచి, నుదుటిపై గాఢంగా చుంబించాను అంగీకార సూచనగా.

వైభవంగా మా పెళ్లి జరిగింది.




ఫస్ట్‌నైట్ నాడు...మా మధ్య గొడవలు రాకూడదనీ.. .వచ్చినా తొందరగా సమసిపోవాలే తప్ప,

**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

ఇద్దరి మధ్య ఎడబాటుకు కారణ కాకూడదనీ, ముఖ్యంగా సమస్యల్ని పడకగది గుమ్మం బయటే వదిలేయాలి త ), మనతోపాటు మంచం దా తేకూడదనీ... ఇలా ఎన్నెన్నో తియ్యని ఒ ందాలు చేసుకున్నాం. అంతేక దు జీవితంలో ఎప్పుడూ, ఎట్టి పరిస్థితుల్లోనూ టిని మరచిపోకూడదని పున్న మిచంద్రుని మీద ప్రమాణం చేసుకున్నాం.

మేమిద్దరం ప్రతీక్షణాన్ని ఎం ఎంజాయ్ చేశాం. నిజానికి ఆ క్రెడిట్ అంతా రమ్యప్రియదే. ఆమె రూపం, లా ణ్యం, మాటలు, చేతలు నా ద ఉత్ప్రేరకంలా పనిచేసేవి. రాత్రి పొందిన మధుర ుభూతి, పగలంతా సుఖసా శ్యంలో తేలిపోయేలా, రాత్రికోసం ఒళ్ళంతా కళ్ చేసుకుని ఎదురుచూసేలా సేది.

నాలో మార్పు నాకే స్పష్టంగా నిపిస్తోంది. బ్యాచిలర్‌గా ఎంత యాంత్రికంగా జీవితం గడిపానో తల్చుకుంటే ఎం ో ఆశ్చర్యం కలుగుతోంది. శృంగారానికి ఇంత శక్తి వుందా? నాలో కొత్త ఉత్సాహాన్ని కెత్తించింది. ప్రతి రాత్రి మధు ానుభూతుల్ని ప్రసాదించే మరపురాని రా( వుతోంది.

ప్రతిరోజు శృంగార రసామృత ్ర గ్రోలే వాళ్ళకి జీవితంలో ఏ లోటూ వుండదు. వాళ్ళు ఏదైనా ధించగలరు. అందుకేనేమో పురుషుడి ప్రతి విజయం వెనక స్త్రీ వుంటుంది.

పూర్వం రాజులు శృంగారం ువ తెలిసే దానికంత ప్రాధాన్యత ఇచ్చేవారు. మహారుషులు సైం ్త్రీల పొందు కోసం తహతహలాడుతూ స్వర్గలోక ప్రాప్తిని ిదన్నింది అందుకేనేమో!

రమ్యప్రియ నా జీవితాన్ని పరి ార్థం చేసింది. వెన్నెల దుస్తుల్లో వున్న మేమిద్దరం ఆలిం ంలోని మధురాను భూతిని సొంతం చేసుకుంటుండ 'టంగ్... టంగ్' పక్కింటి గడియారం పదకొండు ంటలు కొట్ట డంతో మళ్లీ ఈ లోకంలోకి వచ్చా .

ఆమె ఇంకా అటు తిరిగే వుం

పెద్ద ఫోజు... మొగుళ్ళకి 'అది' లవాటు చేయడం... ఆ తర్వాత ప్రతిదానికి ల గడం... మంచంలో సరిహద్దురేఖ , తాకకుండా చేసి ఆనందించడం, అక్కసుగా మ సులో అనుకున్నాను.

అసలు మా ఇద్దరి మధ్య గొడ ంటంటే?

పొద్దున వాళ్ల నాన్న ఫోన్ చేసి ' మ్మకి కాస్త నలతగా వుందని' చెప్పాడంతే. వెళ్తా ని ఒకటే గొడవ. నేను 'ససేమిరా వీల్లేదు' అ ్ను. లేకపోతే ఏంటి? ఇప్పుడు ఆమె పుట్టిం కెళితే తనుండగలడా? అదే కాస్త గట్టిగా అ ్ను. అంతే, గాలి తీసిన బెలూన్‌లా ఆమె యాక్టివ్‌నెస్ పోయి, ముభావం చోటుచేసుకుం

ఆఫీసుకి వెళ్ళొన్న మాటేగాని, మనసంతా ఇంట్లోవున్న ఆమె చుట్టూ పరిభ్రమి స్తోంది.

ఇప్పుడు మంచం మీదకి చేరేదా మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దం అడ్డుగోడగా నిలిచిం .

హఠాత్తుగా రమ్యప్రియ లేచింది. ా వంక చూసింది. నేను అప్రయత్నంగా కళ్ళు మూసుక ్నాను, నిద్రపోతున్నట్టుగా నటిస్తూ.

ఆమె లేచి నా దగ్గరగా వచ్చి కూ ని నా గుండెలమీద చెయ్యేసింది.

నాలో కాంక్షపూరిత విస్ఫోటనం . విద్యుత్ లాంటిదేదో నరనరంలో ప్రవహించింది. రమ్యప్రి ుని అధాటున మీదకి లాక్కున్నాను. ముద్దులు... ముద్దు .. నుదుటి మీద... పెదాల మీద... చెంపల మీద . తీరాన్ని దాటే



తుపాను నన్నావహించింది. ఎక్కడెక్కడ ఎన్నెన్ని చుంబనాలో, మధురమైన ఒత్తిడి ఆలింగనాలో కొన్ని క్షణాల్లో ఆమెలోని తాపాన్ని తారాస్థాయికి తెచ్చాను.

''నీతో మాట్లాడకుండా నేనుండలేనని తెలుసుకదా! నన్నెందుకు ఇప్పటిదాకా విరహాగ్నిలో వేధించి బాధపెట్టావు?'' ఆమె ముంగురులు సవరిస్తూ అనునయంగా అడిగాను.

''నేనా?'' ఆశ్చర్యంగా అంది.

''ఎప్పటిలాగానే మీరు ఆఫీసునుండి రాగానే ముస్తాబయి ఉన్నాను. గుమ్మంలో వున్న నన్ను దాటుకుని లోపలికి వెళ్ళారేగానీ, తియ్యగా మాట్లాడలేదు. భోజనాల సమయంలో కూడా ముక్తసరిగానే మాట్లాడారు. మీతో మనసువిప్పి మాట్లాడుదామనుకున్నాను. కాని, మీ మౌనం నన్ను భయపెట్టింది. కనీసం ఈ పడక మంచం మీదైనా ప్రేమగా పలకరిస్తారనుకున్నాను. కానీ...'' ఆమె గొంతు గద్గదమయింది.

ఆమెని మరింత దగ్గరికి పొదువుకున్నాను. నిజమే! పొద్దుట్నుంచి ఆమె ఎక్కడా కోపం వ్యక్తం చేయలేదు, సత్యభామలా చిందులు తొక్కలేదు. తనే గిల్టీగా ఫీలయి... ఆమెని తప్పించు తిరిగాడు. ఆమెది స్వచ్ఛమైన మనసు కాబట్టే నిర్మలంగా వుండగలిగింది... మాట్లాడగలిగింది.

''నేను పెళ్లిచూపుల నాడే చెప్పాను, జీవితం లోని ప్రతిక్షణం విలువైనదని... దాన్ని సద్వినియోగం చేసుకోవాలని... అనవసర అపోహలతో కాలం వృధా చేయకూడదు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడకూడదు. మనిద్దరి మధ్య చోటుచేసుకున్న నిశ్శబ్దం, మన మనసులని ఎంత అల్లకల్లోలం చేసిందో.. అదెంత నరకమో అనుభవంలోకి వచ్చింది కదా! ఇంకెప్పుడూ మౌనంగా వుండి నా ఎదను ముక్కలుగా కోయకండి... మిమ్మల్ని 'ఆ విషయం'లో పస్తు వుంచి, నన్ను నేను ఎరగా వుంచి ఏనాడూ నా కోరిక తీర్చుకోను. పగటిపూట మన మధ్య చోటుచేసుకునే అలకలు... చిన్న చిన్న గొడవలు పడక మంచం మీద ప్రభావం చూడగూడదు. మన మధ్య ఫస్ట్‌నైట్ నాడు కుదిరిన తియ్యని ఒప్పందాలు ఎన్నటికీ అడ్డుకాకూడదు.

మా అమ్మకి ఒంట్లో బాగాలేదని వెళ్లి చూసొస్తానన్నానే గాని... ఎన్నిరోజులో మీరు అడిగారా? కేవలం ఒక్కరోజు. అదీ పొద్దున వెళ్లి రాత్రికి తిరిగి వచ్చేద్దామనుకున్నాను. అదీ మీరంగీకరిస్తేనే వెళ్ళాలనుకున్నాను. మిమ్మల్ని విడిచిపెట్టి నేను మాత్రం వుండగలనా? నేను కోరుకునే దొకటే... దయచేసి నా మీద వున్న ఈ ప్రేమని జీవితాంతం నాకు వరంగా ఇవ్వండి... నాకంతే చాలు''

రమ్యప్రియని గట్టిగా హత్తుకున్నాను. ఎప్పటికీ రమ్యప్రియే నా భార్య కావాలి మనసులో దృఢంగా అనుకున్నాను.

☆

## సాక్షినందలహరి

తెలుగులో కొన్ని సినిమాలే చేసి, బోల్డు కాంట్రావర్సీ కూడగట్టుకున్న సాక్షి శివానంద్...

★ నాకు ఎర్లీగా లేవడమంటే చచ్చేంత బద్ధకం. అయినా షూటింగ్ కోసం లేవక తప్పదు.

★ జాగింగ్ చేయడం తప్పనిసరి!

★ బ్యాన్, క్యారెట్స్, క్యాబేజీలను లైక్ చేస్తాను.

★ చక్కనమ్మ చిక్కినా అందమే టైప్‌లో నేను స్లిమ్‌గా వుండడానికి కారణం, నా మైండ్‌ని ఎప్పుడూ ఫ్రెష్‌గా వుంచుకోవడమేనంటోంది.... నమ్మేద్దామా!

-రామేశ్వరి